ప్రజాశక్తి
గురువారం 12 సెప్టెంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నిమజ్జనం ప్రదేశంలో ఎస్‌పి పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు :వినాయక చవితి వేడుకలు ఐదో రోజు వేడుకల సందర్భంగా ఎక్కువ మోతాదులో వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనుంది. ఈ నేపథ్యంలో ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గల నిమజ్జనం ఘాట్‌ను ఎస్‌పి జి.కృష్ణకాంత్ బుధవారం ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం ప్రాంతంలోని గణేష్ నిమజ్జన ప్రాంతం వద్ద భద్రతా పరంగా తీసుకున్న పటిష్ట చర్యలను నిసితంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిమజ్జన ప్రాంతంలో బారికేడ్ల ఏర్పాటు, నాటు పడవలు, సిసి కెమెరాల పనితీరు, వినాయక విగ్రహాల ఊరేగింపు రాకపోకల దారులు తదితర అంశాలపై సూచనలు చేశారు. గణేష్ నిమజ్జన సమయంలో నగరంలోని వివిద ప్రాంతాలనుంచి భక్తులు ఇక్కడకు తీసుకొచ్చే విగ్రహాలను ఎత్తే భారీ క్రేన్లను దానికి సంబందించిన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌పి వెంట టౌన్ డిఎస్‌పి , ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పరిశీలిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

కార్మికులకు మెరుగైన వసతులు కల్పించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు తరలి వెళ్లిన మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. విజయవాడ వరద బాధితులకు సహాయసహకారాలందించేందుకు నగర కార్పొరేషన్ కార్యాలయం నుంచి తీసుకెళ్ళిన కార్మికులకు రక్షణ పరికరాలు అందజేయ కపోవడం, అనారోగ్యానికి గురైన వారికి వైద్యసేవలందిం చకపోవడం, భోజనం, వసతి సౌకర్యాలు కల్పించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె పెంచల నరసయ్య, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడారు. విజయవాడలో వరదల నేపథ్యంలో లక్షలాదిమంది నిరాశ్రీయులు కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్కడ పరిసరాలను పరిశుభ్రం చేసేందుకు వారిని జిల్లా నుండి దాదాపు 500 మంది మున్సిపల్ కార్మికులు, కార్పొరేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో వెళ్లారన్నారు. కార్మికులు అలుపెరుగకుండా దాదాపు పది రోజుల నుంచి నిరంతరయంగా పనిచేస్తున్నారన్నారు. పనిచేస్తున్న కార్మికులకు మాస్కులు, గ్లౌజులు, బూట్లు వంటివి ఇవ్వకపోవడం దారుణమన్నారు. దీని వల్ల వారు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం సరైన సమయానికి భోజన వసతి కల్పించడం లేదన్నారు. తమకు భోజన వసతి కాల్పించాలని, వైద్యసేవలందించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి ప్రజల ఆరోగ్యరక్షణ నిమిత్తం మానవతా దక్పథంతో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను కొంతమంది అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అధికారులు కార్మికుల పట్ల ఆ విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. సమస్యలపై అధికారును ప్రశ్నిస్తే కార్మికులకు మెమోలు అందజేస్తామని అధికారులు బెదిరింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. కేవలం మూడు రోజుల మాత్రమే ఉండాలని చెప్పి తీసుకెళ్ళినప్పటికీ అక్కడ పరిస్థితులు దష్ట్యా మున్సిపల్ కార్మికులు కూడా సర్దుబాటు చేసుకుని పది రోజుల నుంచి పనిచేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి వారిని వెంటనే వారి స్వస్థలాలకు రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విజయవాడ వరద సాయం లో పాల్గొన్న మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వాలని, ఐదు రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం హెల్త్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలపట్ల స్పందించిన హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ కార్మికులకు భోజన సమస్య ఏర్పడిందని వాస్తవమే అని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించామన్నారు. కార్మికులకు భోజనానికి ఒక్కొక్కరికి రూ. 400 లు అందజేశా మన్నారు .అక్కడ పనిచేస్తున్న కార్మికులకు ఎటువంటి అసౌకర్యాలు కల్పించకుండా చర్యలు తీసుకుం టామని హామీ ఇవ్వడం జరిగింది. వారిని నగరానికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అనారోగ్యా కారణాలతో విజయ వాడకి వెళ్ళినటువంటి కార్మికుల సంబంధించి వివరణ తీసుకొని విధుల్లో చేర్చుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, సునీల్, వజ్రమ్మ, భారతి, శ్రీను, చంద్రమ్మ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు

మాట్లాడుతున్న వైద్యాధికారులు

పిహెచ్‌సి వైద్యులకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :వికసిత్ భారత్ 2047 పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులకు అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య అధ్యక్షత ఈ కార్యక్రమం నిర్వహించారు. వికసిత్ భారత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన ప్రణాళిక విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా డాక్టర్లుకు తెలిపారు. అవగాహన కార్యాక్రమంలో పాల్గొన్న డాక్టర్లు తమ సిబ్బంది చేత క్షేత్ర స్థాయిలో పరిశీలిన చేసి మాతృమరణాలు, శిశు మరణాలు , క్షయ వ్యాధి, రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, మధుమేహం వ్యాధులు, ఈ వ్యాధులతో సంభవిస్తున్న మర ణాలను నివారించేందుకు సలహాలు, సూచనలు చేయాలని కోరారు. క్షేత్ర స్థాయిలో వచ్చిన సూచనలు పరిగణలోకి తీసుకోని జిల్లా వైద్య వికసిత్ భారత్ 2047 ప్రణాళికలో మార్పులు చేర్పులు చేస్తుందన్నారు. డిప్యూటి డిఎంహెచ్‌ఓ ఎస్‌కె ఖాదర్‌వల్లి, డాక్టరు పి.ఎల్ దయాకర్ , వైద్యులు బ్రిజిత, డిపిఒ కె.రమేష్‌బాబు, డిమో కె.కనకరత్నం పాల్గొన్నారు.

అదాని కృష్ణపట్నం పోర్టుకు వచ్చిన అతిపెద్ద నౌక

అదాని కృష్ణపట్నం పోర్టుకు భారీ నౌక..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అదాని కృష్ణపట్నం పోర్టులో బుధవారం ఓ భారీ నౌక లంగరు వేసింది. ఇంత భారీ సైజ్ నౌక (కేఫ్ వేజల్) అదాని కృష్ణపట్నంకు రావడం ఇదే మొదటిసారి అని పోర్టు వర్గాలు చెబుతున్నాయి. అదాని కృష్ణపట్నం పోర్ట్ లోని మూడవ నంబర్ బెర్త్ లో మొట్టమొదటిసారి ఎంవియాన్‌లి అనే పెద్ద నౌక లంగర్ వేసుకుంది. మూడో నెంబర్ బెర్త్ వద్ద డ్రెజ్జింగ్ అనంతరం భారీ నౌక లంగరు వేయడం ఇదే మొదటిసారి. ఈ నౌక 288.88 మీటర్ల పొడవుతో, 17.48 మీటర్ల డ్రాఫ్ట్ కలిగి ఉందనీ పోర్టు సీఈఓ జిజె రావు వివరించారు. ఈ భారీ నౌక సౌతాఫ్రికా నుంచి లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు లోడుతో అదాని కృష్ణపట్నం పోర్ట్‌కు చేరుకుంది. ఇంత పెద్ద మొత్తంలో సరుకు ఒకే నౌక ద్వారా అదాని కృష్ణపట్నం పోర్టుకు రావడం ఇదే మొదటిసారి కావడం కూడా విశేషం.ఈ భారీ నౌకను పోర్టులో మూడవ నెంబర్ బేర్త్ వద్ద మెరైన్ టీమ్ విజయవంతంగా కెఫ్ వేజల్ లంగర్ వేసుకునేందుకు కృషి చేసింది. కేఫ్ వేజల్ రాకతో అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజెరావ్, జగదీష్ పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, కెప్టెన్ రజిత్ గార్గ్, కెప్టెన్ సాహు, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి.వేణుగోపాల్, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఎస్.కె. జునీద్, ఎండి సిరాజ్, వివిధ విభాగాలు హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

13న ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 13న నగరంలోని ఆర్‌టిసి ఆర్‌ఎం కార్యాలయం ఎదుట ఎపిఎస్‌ఆర్‌టి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగులు ధర్నా నిర్వహించనున్నట్లు ఆ అసోసి యేషన్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం అసోసియేషన్ నాయకులు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ సంస్థలో పనిచేసి రిటైర్డు అయిన అనంతరం అతి తక్కువ పెన్షన్ తీసుకుంటూ దుర్భరమైన జీవితం గడుపుతూ కరోనా సమయంలో సుమారు 150 మంది మృత్యువాత పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్దులకు రూ.4 వేలు పెన్షన్ అందజేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఈపిఎస్-95 పెన్షన్ పథకంలో మినిమం రూ.1000లు అందజేస్తు ఒదన్నారు. ఈ పథకంలో జిల్లాలో 30లక్షల మంది పెన్షన్ పొందుతున్నారన్నారు. 2019 నుంచి రిటైర్డ్ అయినకార్మికులందరికీ ఎన్‌క్యాష్ మెంట్ మొదలగు సెటిల్‌మెంట్స్ తక్షణమే అందజేయాలన్నారు. మరిణించిన కార్మికుల పిల్లలకు తక్షణమే ఉద్యోగని యామకాలు చేపట్టాలన్నారు. మినిమమ్ పెన్షన్ రూ.9 వేలు, డిఏ అందజేయాలన్నారు. పెన్షన్ దారుడు మృతి చెందిన పక్షంలో మృతుడి భార్యకు 60 శాతం పెన్షన్ అందజేయాలన్నారు. ఏపిఎస్ ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.ఆర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు జి.శంకరయ్య, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఈ పి నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పి.రామసుబ్బయ్య, జిల్లా కార్యదర్శులు ఏ లక్ష్మిపతి, పివిసి నాయుడు, జిల్లా అధ్యక్షులు జి.చంద్రమౌళీ , కమిటీ సభ్యులు శ్రీనివాసులు ఉన్నారు.

గుడ్లూరులో ..

టిడిపి నాయకుల ఆరోపణలు అవాస్తవం : వైసిపి

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని ఓగూరు ఎస్సీ (మాదిగ) కాలనీకి చెందిన టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసులు, కొందరు కాలనీవాసులతో కలిసి పత్రికా ప్రకటన విడుదల చేయడం విడ్డూరంగా ఉందని వైసిపి జిల్లా కార్యదర్శి చీమల వెంకట రాజా పేర్కొన్నారు. వారు తనపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రకటన విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను నిగ్గుతేల్చాలన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రుబీనా తెలిపారు. కందుకూరు ప్రాజెక్ట్, వలేటివారిపాలెం 1 సెక్టారులో సిడిపిఒ శర్మిష్ట ఆదేశాల మేరకు సూపర్ వైజర్ రుబీనా ఆధ్వర్యంలో వలేటివారిపాలెం 2 అంగన్‌వాడీ సెంటర్లో పోషణ మాసోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రుబీనా మాట్లాడారు. పోషక విలువలు అధికంగా ఉండే పాలు, గుడ్లు, పప్పు దినుసులు, తాజా ఆకు కూరలు, పండ్లు, తీసుకోవాలని, బాలింతలు, గర్భిణులకు సూచించారు. అంగన్‌వాడీలు కె లక్ష్మి ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు : గర్భిణులు, బాలింతలు కిషోర్ బాలికలు ప్రతిరోజు కాయగూరలు, ఆకుకూరలు తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్టు అధికారిణి అరుణ తెలిపారు. గుడ్లూరు మండలం చెంచీ రెడ్డిపాలెంలో ఝాన్సీ, చిన్నమ్మాయి అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు సందర్భంగా అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఒ అరుణ గర్భిణులు నెల వారీ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత లేకుండా ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు, కూరగాయలు తీసుకోవాలన్నారు. సూపర్వైజర్ కామేశ్వరి ,అంగన్‌వాడీలు చిన్నమ్మాయి ఆయాలు లక్ష్మి తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

లడ్డును దక్కించుకున్న వారు

ఉత్సాహంగా గణేష్ నిమజ్జనం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు బుధవారం నిమజ్జ నానికి బయ లుదేరారు. ప్రత్యేక మండపాల్లో పూజలు నిర్వహించారు. కాకర్ల వారి పాలెం ప్రధాన వీధుల్లో మండపాలు ఏర్పాటు చేసుకుని పూజలు నిర్వహించారు. మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో నిమజ్జనం చేసేందుకు వినయకుని విగ్రహాలను తరలిం చారు. గ్రామంలోని వీధుల్లో ఉత్సవం నిర్వహించారు. రూ.9000కు డబ్బుగోట్టు రమణయ్య దంపతులు లడ్డూను కైవసం చేసుకున్నారు.ఎంపిటిసి సవడబోయిన యానాది, పెయ్యల మాలకొండయ్య అన్నదానం చేశారు.

సమస్యలను పరిష్కరించండి..!

ప్రజాశక్తి-కందుకూరు :నెలరోజుల నుంచి అధికారులకు తమ సమస్యలను వివరిస్తున్నా పరిష్కారం లేదని కందుకూరు అభివద్ధి కమిటీ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరామ్‌కు 24,25 వార్డు పరిధిలోని పలువురు తమ సమస్యను బుధవారం వివరించారు. నివాసాల ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఫలితంగా అనేక ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. దాన్ని తొలగించాలని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు వివరించిన ఫలితం లేదని వి వరించారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే శివరాం మాట్లాడుతూ సమస్యను ఎంఎల్ఎ, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తానని తెలిపారు.

సమస్యలు తెలుసుకుంటున్న దివి శివరామ్

పశు వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి..

సంచార వాహన పశు వైద్యాధికారి డాక్టర్ వాసంతి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ ప్రాంతాల పశు పోషకులు సంచార పశు ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంచార పశు ఆరోగ్య సేవ వాహనం వైద్యాధికారి డాక్టర్ కె వాసంతి సూచించారు. ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. వలేటివారిపాలెం సహాయ సంచాలకులు డాక్టర్ కె.వి బ్రహ్మయ్య సూచనలతో పశుపోషకులకు వాహన సేవలను అందజేస్తున్నట్లు తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో ప్రస్తుతం 2 పశు సంచార వాహనాలు అందు బాటులో ఉన్నాయన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కందుకూరు తో పాటు వలేటివారిపాలెం, లింగస ముద్రం మండలాలకు సంబంధించి వలేటివారి పాలెంలో వాహనం ఉందన్నారు.పాడి రైతులకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కు పాడి రైతులు ఫిర్యాదు చేసి తమ పశు వుల ఆరోగ్య సమస్యలను వివరిస్తే సంచార వాహనం వెంటనే సంబంధిత గ్రామానికి వెళ్లి వైద్య సేవలు అందిస్తుందన్నారు. 1962 సంచార పశు ఆరోగ్య సేవ వాహనానికి ఒక పశు వైద్యాధికారి తో పాటు పారావెట్ సహాయకుడు, వాహనం డ్రైవర్ ను సంచార వాహనానికి ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. పశువులకు సాధారణ మందులు, ఇంజక్షన్లు వాహనంలోనే అందుబాటులో ఉంటాయన్నారు. ఆపరేషన్ అవసరమైన జీవాలను సమీపంలోని వీపీసీలు, ఇంకా పెద్ద సమస్య ఉంటే జిల్లా కేంద్రాలకు తరలించి చికిత్స నిర్వహించి మళ్లీ వారి గ్రామాలన్లోనే జీవాలను వదిలిపెడతామని వివరించారు. పాడి రైతుల సమస్యలపై ఫిర్యా దులు రాని పక్షంలో సంచార వాహనాన్ని ఖాళీగా ఉంచ కుండా గ్రామాలకు తీసుకెళ్లి పశువులకు అవసరమైన వైద్య సేవలను అందజేస్తామని డాక్టర్ వాసంతి తెలిపారు.

డాక్టర్ వాసంతి

సంచార పశువైద్య సేవల వాహనం

పశుపోషకులకు అవగాహన అవసరం

కందుకూరు నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో ఉండే పశు పోషకులకు తమ కోసం ఇలాంటి పశు ఆరోగ్య సంచార వాహనం ఒకటి ఉందన్న విషయమే తెలియదంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం ద్వారా పశుపోషకులకు ఇన్ని రకాల సేవలు కల్పిస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల పశుపోషకులు ఇప్పటికీ వారికి తెలిసిన సమీప గ్రామాల్లోనే ప్రయివేటు పశు వైద్యులపైనే ఆధారపడుతునాన్రు. జీవాలకు ఏదైనా చిన్నపాటి సమస్య వచ్చినప్పుడు అవగాహన లేమితో వారికి తెలిసిన సమీప గ్రామాల్లోని ప్రయివేటు పశువైద్యులను సంప్రదిస్తున్నారు. ప్రభుత్వం ద్వారా పశుపోషకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామ సచివాలయాలలోనే ఒక సహాయకుడిని నియమించినప్పటికీ పాడి రైతులకు ఆయన ఎవరోకూడా తెలియకపోవడం శోచనీయంగా ఉంది. గ్రామ సచివాలయ పశువైద్య సహాయకులు వారికి తీరిక ఉన్న సమయాలలో సచివాలయాలకు వచ్చి కాసేపు కాలక్షేపం చేసి ఇళ్లకు వెళ్లడం అలవాటుగా మారింది. పశు పోషకులకు ఈ దుస్థితిని తొలగించి నిత్యం పశువైద్య సేవలు అందాలంటే తొలుత గ్రామ సచివాలయ పశు వైద్య సహాయకుడెవరో ఆ గ్రామంలోని పాడి రైతులకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. సంచార పశు ఆరోగ్య సేవ వాహనం ద్వారా గ్రామాల్లోని పాడి రైతులకు విస్తతంగా అవగాహన కల్పించాల్సిన అవసరముంది.

మాట్లాడుతున్న ఎపిఒ సుజాత

'ఉపాధి'లో అక్రమాలకు పాల్పడితే చర్యలు : ఎపిఒ

ప్రజాశక్తి-కందుకూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పపడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కందుకూరు ఎపిఒ ఎల్ వి సుజాత హెచ్చరించారు. ఉపాధి హామీ పనికి వచ్చిన కూలీలు పని ముగిసే వరకు ఫోటో తీసుకుని మాత్రమే పని ప్రదేశము నుంచి వెళ్లాలన్నారు. కందుకూరు ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సుజాత మాట్లాడుతూ ఉన్నత అధికారాల ఆదేశాలు మేరకు ఉపాధి హామీ పథకంలో అవక తవకాలకు పాల్ప పడితే నగదును తిరిగి వసూలు చేస్తామని వివరించారు. విధిగా నాలుగు గంటలు పని చేయాలని పేర్కొన్నారు. కొలతలు వేసి రూ 300 గిట్టుబాట కూలీ వచ్చే విధంగా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో టిఎలు బ్రహ్మనాయుడు, హరి, వీరయ్య ఉన్నారు.

మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో చర్చిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

కాలీ ఫ్లవర్‌లో జలగలు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కూరగాయలు, ఆకుకూరల్లో చిన్నచిన్న పురుగులు ఉండడం సహజం. అయితే పురుగులు కాకుండా కాలీ ఫ్లవర్‌లో కనిపించిన జలగలను చూసి కుటుంబ సభ్యులు షాక్ తిన్నారు. కుటుంబ సభ్యులను షాక్‌తో పాటు జలదరింపునకు గురి చేసిన ఈ ఘటనకు సంబంధించిన వి వరాలిలా వున్నాయి. తోటపల్లిగూ డూరు మండలం, తోటపల్లి పంచా యతీ కామాక్షినగర్ ప్రాంతానికి చెందిన కుందవరం బాబీ ఇమ్మనుయెల్ కుటుంబ సభ్యులు మంగళవారం నె ల్లూరు కూరగాయల మార్కెట్ కు వెళ్లి కొన్ని కూరగాయలు తెచ్చుకున్నా రు. కూర వండుదామని కాలీ ఫ్లవర్ తరుగుతుండగా నల్లగా నిగిగలాడి పోతున్న జలగ పువ్వులో నుంచి బయటకు వచ్చింది. జలగను చూసి కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ తిన్నారు. కూరగాయలు, ఆకు కూరల్లో చిన్న చిన్న పురుగులు ఉండడం చూస్తూనే ఉంటాం. ఈ కాలీఫ్లవర్‌లో ఏకంగా జలగలు కనిపించడం గమనార్హం. ముఖ్యంగా వర్షా కాలంలో కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించి కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూ చిస్తున్నారు. ఎందుకంటే ఆకులు, చెట్ల మీద చిన్న చిన్న పాములు, పురుగు లు లాంటివి ఉంటాయని, అవి కూ రలపై చేరి వాటిని ఆహారంగా తీసుకుంటాయి. చూసుకోకుండా ఇంటికి తీసుకువస్తే వాటిని చూసి భయప డాల్సి వస్తుంది. ఇది వాస్తవమో కాదో తెలియదు గానీ ఇటీవల కాలీ ఫ్లవర్ లో ఏకంగా ఓ పా ము దర్శనమిచ్చిన ఘటన సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఓ గహిణి కాలీఫ్లవర్ కూర చేద్దామని కట్ చేస్తుండగా అందులో ఓ పాము కనిపించింది. ఏదేమైనా కాలీ ఫ్లవర్ లో జలగలు కనిపించిన ఈ ఘటన హాట్ టాపిక్ అయింది.

కాలీ ఫ్లవర్‌లో ఉన్న జలగ దృశ్యం

ఆలయాల నిర్మాణానికి సహకరించండి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలోని పలుచోట్ల ఆలయాల నిర్మాణాలకు సహకారం అందించాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం విజయవాడలో మంత్రి రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నాగేశ్వరరావు కలిసి నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. ఉలవపాడు మండలం, చాకిచెర్ల, వలేటివారిపాలెం మండలం శామీరపాలెం (కూనిపాలెం) గ్రామాల్లో రామాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. వాటి స్థానంలో కొత్త నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని ఎంఎల్ఎ కోరారు. వలేటివారిపాలెం మండలం బొంతవారిపాలెం గ్రామంలో నూతన రామాలయ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి, నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

పలుచోట్ల సిపిఎం శాఖా మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నెల్లూరు నగర పండ్ల మార్కెట్ హమాలీశాఖ మహాసభ బుధవారం జరిగింది. తొలుత చిన్నబజారులో ర్యాలీ నిర్వహించారు. ముందుగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఎర్రజెండాను సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు అత్తిమూరి శ్రీనివాసులు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల హక్కులను పరిరక్షించేలా కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నగర కమిటీ పరిధిలో జరుగుతున్న సిపిఎం శాఖా మహాసభలలో కార్మికుల సమస్యలపై సమగ్రంగా చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు ఏ సంక్షేమం లేకుండా ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, పనిగంటలు, పని భద్రత, బీమా మొదలగు సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. అన్ని వసతులతో, అక్టోబర్ 20 21 తేదీలలో బాలాజీ నగర్ లో జరుగు నగర సిపిఎం మహాసభలను కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ఎ.బసవయ్య అధ్యక్షత వహించగా, నగర పండ్ల మార్కెట్ హమాలీ శాఖ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాసులును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బీవీ నరసింహ, సౌందర్ రాజన్, మాల్యాద్రి, సుబ్బయ్య, రేవతితి, లక్ష్మి, విజయ, రమణారెడ్డి, నారాయణ, వెంకటేశ్వర్లు, బుజ్జయ్య, కార్మికులు, పాల్గొన్నారు.

లారీశాఖ మహాసభ

నగర కమిటీ పరిధిలోని సిపిఎం లారీ శాఖ మహాసభ పప్పుల వీధి వాటర్ ట్యాంక్ వద్దనున్న వి.మాలకొండా రెడ్డి భవనంలో యు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభం ముందుగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పప్పుల వీధి వాటర్ ట్యాంకర్ సెంటర్ వద్దనున్న అరుణ పతాకాన్ని లారీ శాఖ కార్యదర్శి ఎస్ అంకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికేట్ (ఎఫ్.సి) మంజూరు, రిజిస్ట్రేషన్ మంజూరు చేసే అధికారాన్ని ప్రయివేట్ కంపెనీలకు కట్టబెట్టిందన్నారు. ఈ నిర్ణయం సరైనది కాదన్నారు. ఇటువంటి అనేక సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. నివాస ప్రాంతాలలో సామాన్య మధ్యతరగతి ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలబడింది అన్నారు. మున్సిపల్, అంగన్వాడీ, ట్రాన్స్ పోర్ట్, హమాలీ, ఆశా మొదలగు రంగాలలోని కార్మికుల హక్కుల కోసం పోరాడిన కార్మికులకు అండగా నిలిచి విజయం సాధించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. అక్టోబర్లో జరిగే సిపిఎం నెల్లూరు నగర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. శాఖా కార్యదర్శిగా ఎస్. అంకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు బీవీ నరసింహ, కె.వెంగయ్య, శాఖా కార్యదర్శులు ఎస్ అంకయ్య, పి సుధాకర్, నాయకులు సిహెచ్ దామోదర్ రెడ్డి, చెంచలు, రవి, మహేష్ రెడ్డి, జమీర్, నాగయ్య, కార్మికులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్ శాఖా మహాసభలు

బుజబుజనెల్లూరులో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

రూరల్ ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆర్టిసి ఎన్జివిఓస్ 32వ డివిజన్ మహాశాఖ,ఆవుల రాజేశ్వరి, పుచ్చలపల్లి 30వ డివిజన్ రామచంద్రారెడ్డినగర్,చంద్రబాబు నగర్ చెరుకూరు హజరత్తయ్య, 25 డివిజన్ బుజబుజనెల్లూరు కరిపం కృష్ణమూర్తి జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్, రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కెన్నెడీకుమార్, కోండా ప్రసాద్ పాల్గొన్నారు.

దేవప్రసన్న జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి జిల్లా పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ ఓబులాపురం దేవప్రసన్న పుట్టినరోజు వేడుకలను సోదరుడు స్థానిక నాయకులు, యువతతో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో సోదరుడు ఓబులాపురం కొండలరావు క్రిస్టియన్ యూత్ జనసేన, టిడిపి యువ కార్యకర్తలు కలిసి బిషప్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ బిషప్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చడంలో రాజకీయ నాయకులతో మంచి సంబంధాలు కలిగి ప్రజలకు అత్యంత అవసరం ఉన్న బిషప్ డాక్టర్ దేవ ప్రసన్న మునుముందు రోజుల్లో ఎన్నో ఇలాంటి పుట్టినరోజు కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ముందుగా పాస్టర్ యెహోషువ కేకును కట్ చేసి సోదరుడు పలువురు నాయకులకు అందజేసి అందరికీ పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆరిషాతో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ లు అందజేశారు. యెహోషువ రవి, శివ, ప్రదీప్, ప్రసన్న, వెంకటేష్, జనసైనికులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

42 మందికి ఏ గ్రేడ్ సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-కావలి : పాతూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెందిన రెండవ సంవత్సరం ఎన్సిసి కేడెట్స్ 54 మంది 2024 జనవరిలో ఏ సర్టిఫికేట్ పరీక్షకు హాజరైనారు. వీరిలో 42మంది ఏ గ్రేడ్, 12 మంది బి గ్రేడులో సాధించారు. వీరందరికీ బుధవారం ప్రధానోపాధ్యాయులు వి సుబ్బారావు, ఎన్సిసి అధికారి షేక్ మస్తాన్ వలి, హవల్దార్ దేవేంద్ర కుమార్ శర్మ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ ఎన్సిసి సర్టిఫికెట్ (త్రివిధ) ఆర్మీ,పోలీసిక్స్, డిఎడ్, బిఇడి, మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులలో జాయిన్ కావడానికి, ఆర్మీ, నావెల్, ఎయిర్ ఫోర్స్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్, పోలీస్డిపార్ట్మెంట్ లలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.

వరద బాధితులకు 'సూరా' విరాళం



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : విజయవాడలోని పలు ప్రాంతాల వరద బాధితుల సహాయార్థంగా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన టిడిపి నాయకులు సూరా శ్రీనివాసుల రెడ్డి తనవంతు సహాయంగా రూ.50వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు కారణంగా భారీ వర్షాల కారణంగా విజయవాడలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. వీరికి కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి భారీ విరాళాన్ని అందజేయడంతో పాటు గత మూడు రోజులుగా విజయవాడలోనే ఉంటూ వారి యోగక్షేమాలను తెలుసుకోవడంతోపాటు వారికి ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని తన వంతు సహాయంగా రూ.50వేల చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ చెక్కును కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డికి బుధవారం అందజేశారు. ఈ వరద బాధితులను అందజేయాలని కోరినట్లు వెల్లడించారు. బాధితుల కోసం ముందుకు వచ్చి సాయం చేసిన సూరా శ్రీనివాసులు రెడ్డిని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు.

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-కావలి : కావలి మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో 14న శనివారం జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, కావలి, కలిగిరి, జలదంకి, కొండాపురం, బోగోలు, కావలి మండల పరిధిలోని సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా పేదలు, మహిళలు ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చన్నారు.

వినాయక నిమజ్జనానికి బందోబస్తు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం తాటిచెట్లపాలెం సముద్ర తీర ప్రాంతాన వినాయక చవితి పండుగను పురస్కరించుకొని 5వ రోజు మండలంలోని పలు ప్రాంతాల నుండి గణనాథుని విగ్రహ నిమజ్జనానికి విచ్చేసిన భక్తులకు నిమజ్జన సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రాణహాని సంభవించకుండా మాదాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బిట్రగుంట ఎస్ఐ బొజ్జ నాయక్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులను ఎప్పటికప్పుడు సముద్రపు లోతుకు వెళ్ళకుండా నియంత్రిస్తూ లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచుకొని ఎటువంటి ప్రాణహాని జరగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడకు పంపిన కార్మికులను

వెనక్కి తీసుకురావాలి : సిఐటియు

ప్రజాశక్తి-కావలి

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

వరద ముంపు బాధితుల సహాయార్థం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిశుభ్రం చేసే నిమిత్తం కావలి నుండి తీసుకొని వెళ్లిన పారిశుధ్య కార్మికులను తిరిగి కావలికి తీసుకొని రావాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ మేనేజర్ షేక్.సికిందర్‌కు అర్జీ అందజేశారు. అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ విజయవాడ ముంపు బాధితుల సహాయార్థం మున్సిపల్ కార్పొరేషన్ పరిశుభ్రం చేసే నిమిత్తం కావలినుండి సుమారు సుమారు 90మంది కార్మికులను తీసుకొని వెళ్లారని తెలిపారు. ఇక్కడి నుండి తీసుకొని వెళ్లేటప్పుడు మూడు రోజులలో మరలా తిరిగి పంపిస్తామని అధికారులు చెప్పారని, అది జరగలేదని ఇప్పటికీ 9రోజులు అయిందని కార్మికులు వెళ్లేటప్పుడు రెండు జతల బట్టలు మాత్రమే తీసుకొని వెళ్లడం జరిగిందని, ఆ దుస్తులు బురద నీళ్లల్లో తడిసిపోయి వేసుకునేందుకు దుస్తులు కూడా లేవని అక్కడ కార్మికులకు సక్రమమైన ఆహారం పెట్టట్లేదని వారి బాగోగులు పట్టించుకోవట్లేదన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బురద నీళ్లల్లో కార్మికులు పనులు చేస్తున్నారని దానివల్ల కార్మికులు అలసిపోయారని వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని కార్మికులను తీసుకుపోయి వారి బాగోగులు అధికారులు పట్టించుకోకపోవడం చాలా అన్యాయమని అంతేకాకుండా విజయవాడ వెళ్లని కార్మికులను ఇక్కడ మస్టర్లు వేయకుండా పనులకు ఆపేసి ఇబ్బందులు పెడుతున్నారని ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. కుటుంబ సమస్యల వల్ల ఆరోగ్య సమస్యల వల్ల విజయవాడకు వెళ్లని కార్మికులను మస్టర్లు వేయకుండా పనులకు పంపకుండా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఇది సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా విజయవాడ వెళ్లిన కార్మికులను తిరిగి వెంటనే కావలికి రప్పించాలన్నారు. వారికి ఐదు రోజులు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని విధులకు ఆపేసిన కార్మికులను వెంటనే మస్టర్లు వేసి పనులకు పంపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి మధుసూదన్ రావు, యూనియన్ నాయకులు తురక సీనయ్య, కె.బాబు, శెట్టిపల్లి మాలకొండయ్య, మహిళా నాయకులు పల్లిపాటి అనిత, పరుసు చిన్నమ్మ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న జెవివి నాయకులు దస్తగిరి అహ్మద్

వెనుకబడిన ఉదయగిరి మెట్ట ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లా జన విజ్ఞాన వేదిక షేక్ దస్తగిరి అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ జూలై 21వ తేదీన ఉదయగిరి జిల్లా సాధన కమిటీ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళగిరి గ్రీవెన్స్‌లో ఉదయగిరి జిల్లా ఏర్పాటు గవర్నమెంట్ హాస్పిటల్‌లో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. స్పందించిన సిఎం, డిఎంహెచ్‌ఒకు వినతిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారన్నారు. అందుకు స్పందించిన జిల్లా డిఎంహెచ్ఒ కిడ్నీ డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు తాము చేయలేమని అది తమ పరిధిలోని అంశం కాదని తెలిపారన్నారు. ఈ విషయంపై మండల ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ ఒకటే మన ప్రాంత కిడ్నీ డయాలసిస్ పేషెంట్ల ఆరోగ్యం కోసం సెంటర్ తెచ్చేందుకు సిద్ధం కావాలన్నారు. మరొక సెంటర్ వింజమూరుకు శాంక్షన్ అయిందని తెలుస్తుందని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ శాసన సభలో ఉదయగిరి వింజమూరు లో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, అక్కడ కిడ్నీ పేషెంట్లు ఎక్కువ మంది ఉన్నారని కాబట్టి కిడ్నీ డయాసిస్ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజానీకాన్ని ఆదుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రిని విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. వారు సానుకూలంగా స్పందించి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అప్పుడే తెలిపినా కానీ ఇప్పుడు ఉదయగిరిలో కిడ్నీ డయాలసిస్ సెంటరు ఏర్పాటు చేయలేమని తెలపడం బాధాకరమన్నారు. ఎంఎల్ఎ కాకర్ల సురేష్ స్పందించి ఉదయగిరి హాస్పిటల్‌లో కిడ్నీ డయాలసిస్ సెంటరు ఏర్పాటు చేసే దిశగా చొరవ తీసుకుని ఇక్కడ కిడ్నీ రోగులందరినీ ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలందరూ ఒక్కటై ఎంఎల్ఎతో మాట్లాడి హాస్పిటల్‌లో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి కలిసి మాట్లాడి సాధించుకుందామని విజ్ఞప్తి చేశారు.

అటవీ అమరవీరులకు నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు : జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా డివిజన్ ఫారెస్ట్ రేంజర్ ఆర్.శేఖర్, మండలాధికారులు అటవీ సిబ్బంది పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం స్మగ్లర్ వీరప్పన్ చేతిలో డిఎఫ్ఒ శ్రీనివారావు సెప్టెంబర్ 11న బలైయ్యారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు సోమవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో పచ్చదనం 21 నుండి 50శాతం వరకు తీసుకురావాలనే రాష్ట్ర ప్రతిపాదనలను అమలు చేస్తున్నామన్నారు. వర్షపాతం తక్కువగా నమోదు అవుతున్నందున ఈ మండలాన్ని ఎన్నుకున్నామన్నారు. మండలానికి సమీపంలో సోమశిల, శ్రీశైలం డ్యామ్‌లు ఉన్న కాలువల ద్వారా నీటి వసతులు లేవన్నారు. మొక్కలు నాటడం వల్ల నీటి శాతాన్ని పెంచేందుకు పిల్లలద్వారా మొక్కలు నాటిస్తే నేటి బాలలే రేపటిబావి భారత పౌరులన్నారు. పాఠశాల ప్రాంగణంలో 21జాతులు మొక్కలను విద్యార్థులతో నాటించామన్నారు. తహశీల్దార్ స్వప్న, ఎంపిడిఒ నాగమణి, ఎస్ఐ శ్రీనివాస రావు, ఎంఇఒ ధనలక్ష్మి, టిడిపి మండలాధ్యక్షులు జనార్ధన్ నాయుడు, వ్యవసాయాధికారి రామ్మోహన్, ఎపిఒ వెంకట నారాయణ, కెజిబివి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతు, లక్ష్మీదేవి, ఆర్ఐ సురేంద్ర, డిఆర్ఒలు రవీంద్రబాబు, ఖాజారంతుల్లా, రవీంద్ర, విద్యార్థులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కావలి : జమాతె ఇస్లామి హింద్, మహిళా విభాగం, కావలి శాఖ ఆధ్వర్యంలో బుధవారం "నైతికతే నిజమైన స్వేచ్ఛా ఉద్యమం" అవగాహనా సదస్సులు కావలి కాకతీయ స్కూల్, క్రాంతి స్కూల్స్‌లో నిర్వహించారు. 01.09.2024 నుండి 30.09.2024 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కాకతీయ స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుష్రా ముహమ్మద్, శారద ప్రసంగించారు. కార్యక్రమంలో సభ్యులు కార్యకర్తలు మహిళా విభాగం బాధ్యులు మహమ్మద్ ఫాతిమా, సభ్యులు కార్యకర్తలు షేక్ నూర్జహాన్, షేక్ బుష్రా, షేక్ షాహినా,షేక్ హబీబా పాల్గొనడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా చాకలికొండ శారద పాల్గొని మాట్లాడుతూ నేడు పిల్లలలో నైతికత అనేది చాలా అవసరమన్నారు. అలాగే పిల్లల్లో "గుడ్ టచ్ - బాడ్ టచ్" అవగాహన కూడా కల్పించడం చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు బుష్రా, షకీలా, షాహిన, సుమయ్య, పర్వీన్, నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం'

ప్రజాశక్తి-కావలి : కావలి ఆర్‌టిసిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు 9959225643 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని, వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. గత డయల్ యువర్ డిఎం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని పరిష్కరించమని ఆయన వివరించారు. కావున తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

చిన్నారి విరాళాల సేకరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : విజయవాడ వరద బాధితుల కోసం ఓ చిన్నారి విరాళాలు సేకరించడం అక్కడ వారిని ఆశ్చర్యపరిచింది. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో సోమవారం ఓ ప్రయివేటు పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న సాత్విక విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు సేకరించింది. తనవంతు వరద బాధితులకు సాయం చేసేందుకు విరాళాలు సేకరించినట్లు చిన్నారి తెలిపింది. ఆమె దాతృత్వం స్థానికంగా ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. స్థానిక ప్రజలు సాత్వికను అభినందించారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో ఏర్పాటు చేసిన గణేష్ కమిటీ వినాయకుడి విగ్రహాన్ని, శ్రీహరిరెడ్డి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాలను ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి దర్శించారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ వారు ఏర్పాటు చేసిన లడ్డును రూ.10వేలకు లక్ష్మి పాడుకున్నారని కమిటీ వారు తెలిపారు. ఆయనతో టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఎల్.సుధీర్‌బాబు, ఎల్ మాధవరావు, వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు, గణేష్ కమిటీ సభ్యులు శివ, మధు, నవీన్, శ్రీను, సాయి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిఒ 85కు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-జలదంకి

నిరసన తెలియజేస్తున్న సిబ్బంది

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఆ సంఘ జాయింట్ సెక్రటరీ జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎ.శ్రీనివాసులు, తోటి ఆరోగ్య సిబ్బంది సంఘీభావంతో బుధవారం జిఒ నెంబర్ 85కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ.శ్రీనివాసులు మాట్లాడుతూ జిఒ నెంబర్ 85ను ప్రభుత్వం అర్థాంతరంగా తీసుకురావడం ద్వారా, మూడు సంవత్సరాలు సర్వీసున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు తదుపరి ఉన్నత విద్యాభ్యాసాలకు వెళ్లడానికి అవకాశాలు సన్నగిల్లిపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, గొల్లపూడి వారికి రాష్ట్ర సంఘం తరపున పలు తపాలుగా విన్నపాలు చేసినప్పటికీ ఎటువంటి సానుకూలత రాకపోవడంతో సెప్టెంబర్ 10వ తేదీ నుండి రోజువారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. అందులో భాగంగా 10వ తేదీ విధులు నిర్వహిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన, 11, 12వ తేదీ నుండి నిరసన కొనసాగిస్తూ ప్రభుత్వ చర్చల కోసం ఎదురుచూపు 13వ తేదీ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించకపోతే అత్యవసర సర్వీసులు తప్ప మిగతా విసి, టిసి, రిపోర్టింగ్‌లు అధికారిక కమ్యూనికేషన్స్ నిలుపుదల చేయడానికి, 14వ తేదీ కేవలం అత్యవసర సేవలు మాత్రమే చూడటం, 15వ తేదీ చలో విజయవాడ ర్యాలీ నిర్వహించి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వారి ఎదుట నిరసన ప్రదర్శన, 16వ తేదీ జిఒ నెంబర్ 85 రద్దుకు నిరవధిక నిరాహార దీక్ష చేయడం, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల న్యాయమైన ఆందోళనను పరిగణలోనికి తీసుకొని జిఒ నెంబర్ 85ను తక్షణమే రద్దు చేయాలని ఎపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఎ.అడపాల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, నెల్లూరు వారికి నిరసన పత్రాన్ని పంపుతున్నట్లు తెలియజేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.సోమేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.హరిప్రసాద్, హెల్త్‌విజిటర్ కె.శోభా రాణి, ఫార్మసిస్ట్ కోటేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు అజీస్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అజీస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు మండలం చెర్లోఎడవల్లి జెడ్‌పి పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎమ్‌డి అజీస్‌కు జిల్లా అధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించి అవార్డును ప్రదానం చేయడంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.విష్ణుప్రియ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణుప్రియ మాట్లాడుతూ కష్టపడితే ఫలితం తప్పక ఉంటుందని, తమ పాఠశాలలోని భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఎమ్‌డి అజీస్ సేవలను గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడంతోపాటు అవార్డు ప్రధానం చేయడం తమ పాఠశాలకు జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చిందని పాఠశాల తరపున ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అజీస్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎల్ రవీంద్ర, ఎస్.అజరత్తయ్య, ఎం.శ్రీనివాసులు, లక్ష్మీప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

కావలి రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కావలి

కావలి రెడ్‌క్రాస్ సిబ్బందిని అభినందిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్

విజయవాడ వరద బాధితులకు పలు ప్రాంతాలలో కావలి రెడ్‌క్రాస్ మెడికల్ రిలీఫ్ టీం సభ్యులు వైద్యసేవలు అందిస్తున్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్రశాఖ సూచించిన లోతట్టు ప్రాంతాలైన సితార నగర్, కండ్రిక, సింగ్ నగర్‌లలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో ఉచితంగా మందులు పంపిణీ, ప్రాథమిక చికిత్స చేస్తున్నారు. ఈ సమయంలో అక్కడ పర్యటిస్తున్న రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ బుధవారం వైద్యశిబిరాలను సందర్శించి కావలి నుండి లక్ష రూపాయల విలువైన మందులు తీసుకు వచ్చి ఉచితంగా పంపిణీ చేస్తున్నందుకు అభినందించారు. అదే సమయంలో అక్కడ ఉన్న మచిలీపట్నంకు చెందిన రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు రమేష్ బాబు కావలి బృంద సభ్యులను పరిచయం చేస్తూ, ఈ బృందం గతంలో కేరళ, చెన్నై వరదలు, హుదూద్, తిత్లీ తుఫాన్‌లలో కూడా సేవలందించారని తెలుపగా, ప్రకృతి వైపరీత్యాలకు సత్వరమే స్పందిస్తున్న కావలి రెడ్‌క్రాస్ శాఖను, వారిని ప్రోత్సహిస్తున్న కావలి ప్రజలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కావలి మెడికల్ రిలీఫ్ టీం సభ్యులు బీదా లక్ష్మీనంద, నచికేత్, ఫయాజ్, మధు, వెంకటేశ్వర్లును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

పేదరికాన్ని నిర్మూలించాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో పీడనలేని అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రజాస్వామిక వాదులు, పౌర సంస్థలు కృషి చేయాలని సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్య సమర యోధులు కలలు కన్న, నవ సమాజ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు అధికారులు స్వచ్ఛంద సంస్థలు ప్రజలను చైతన్య పరిచి ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. భారత దేశంలో ఎంతోమంది సంఘ సంస్కర్తలు సామాజిక రుగ్మతులపై పోరాడి, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపూర్ణం కావడానికి కృషి చేశారని తెలిపారు. నేడు అదేస్ఫూర్తితో భారతరత్న బిఆర్.అంబేద్కర్, మహాత్మాగాంధీ, లోక్ నాయక్, జయప్రకాష్ నారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, లాంటి ఎందరో మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని అవినీతికి తావులేని స్వచ్ఛమైన పరిపాలన అందించే విధంగా వ్యవస్థను నిర్మించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు నిరంతరం సమాజాన్ని మేల్కొల్పాలన్నారు.

ఘనంగా పోషక మాసోత్సవాలు

ప్రజాశక్తి-అనంతసాగరం

వరికుంటపాడులో..

మండలంలోని మంచాలపల్లి గ్రామంలో గర్భిణులకు పోషక ఆహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్ట్ సిడిపిఒ పద్మావతి మాట్లాడుతూ గర్భిణులు తక్కువ ఖర్చుతో మనకు అందుబాటులో ఉన్న పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. పాలు, గుడ్డు, ఆకుకూరలు లాంటి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, అలాగే గర్భిణులకు రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్‌లు సునీత, విజయమ్మ, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గర్భిణులు ఆరోగ్య విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తిమ్మారెడ్డిపల్లి సెక్టర్ సూపర్‌వైజర్ షేక్.షాను అన్నారు. బుధవారం మండలంలోని తూర్పు కొండారెడ్డిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో జన్ ఆందోళనలో భాగంగా పౌష్టికాహార మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లులు గర్భవతిగా నమోదైనప్పటి నుంచి మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. గర్భిణులు తీసుకునే పౌష్టిక ఆహారంతో కాన్పులు సమయంలో మరణాలు తగ్గించవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తిరుపతమ్మ, రజియా, చిన్ని, శైలజ, తదితరులున్నారు.

మట్టిరోడ్డు నిర్మాణం పరిశీలన

పనులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నారంపేట గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి కూలీల ద్వారా జరుగుతున్న మట్టిరోడ్డు నిర్మాణ పనులను ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పరిశీలించారు. పని ప్రదేశంలో పనిచేస్తున్న వారి హాజరు పరిశీలించారు. 45మంది వేతనదారులు హాజరైనట్లు గుర్తించారు. కొలతల ప్రకారం పని చేయాలని తద్వారా పూర్తి వేతనం లభిస్తుందని వేతనదారులకు తెలిపారు. కొలతల ప్రకారం పనిచేయించి రూ.300 పొందేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ సిబ్బందికి సూచించారు. వినోద్ టిఎ, రామయ్య ఎఫ్ఎ ఉన్నారు.

జగనన్న కాలనీలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

జగనన్న కాలనీపై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఉదయగిరి వరికుంటపాడు మండలాల్లో బుధవారం జిల్లా విజిలెన్స్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్‌రెడ్డి వారి బృందాలు తనిఖీలు నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న లే అవుట్‌లలో నిర్మించిన పక్కా గృహాలు వాస్తవ పరిస్థితులు కంప్యూటర్లో నమోదు చేయబడిన వివరాలను సరి చూశారు. అలాగే సిమెంటు స్టీలు గోదాములను తనిఖీ చేసి లబ్ధిదారులకు ఇవ్వాల్సిన స్టీలు సిమెంటు ఎంతమేర ఇచ్చారు వాటిల్లో అవకతవకలు ఏమైనా జరిగాయా అని రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో నివేదికలు తయారు చేసి జిల్లా విజిలెన్స్ ఉన్నతాధికారులకు పంపిస్తామని తదుపరి చర్యలు వారిపై ఆధారపడి ఉంటాయని తెలిపారు. ఆయనవెంట హౌసింగ్ డిఇ ప్రసాద్, ఎఇ రామకృష్ణారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

గండవరపు మస్తానయ్య మృతి

ప్రజాశక్తి-కోవూరు

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య అన్న గండవరపు మస్తానయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు గురువారం ఉదయం 9 గంటలకు పాటూరులో ఉత్తర పల్లిపాళెంలో జరుగుతాయి.

రూ.10లక్షలు విరాళం

ప్రజాశక్తి-కావలి

విజయవాడలో సంభవించిన వరదలలో ఇబ్బందులు పడుతున్న వారికీ, సహాయక చర్యల నిమిత్తం కావలి మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతులకు అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు జగన్‌ను ఆయన నివాసంలో కలిసి రూ.10లక్షల చెక్కు అందజేశారు.

ఆదరణ కేంద్రంలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీకి చెందిన కెజిఎన్ బిరియాని హోటల్ యజమాని గౌస్ కుమారుడు షఫీ జయంతి సందర్భంగా బుధవారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో పండ్లు స్వీట్స్ బిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో అధ్యక్షుడు షమీవుల్లా ఆధ్వర్యంలో ఆదరణ కేంద్రంలోని వారికి అందజేశారు. ఈ సందర్భంగా షమీవుల్లా మాట్లాడుతూ షఫీ ఆత్మకు శాంతి చేకూరాలని ఇంకా రాబోయే రోజుల్లో గౌస్ కుమారుడు షఫీ పేరుపై మంచి కార్యక్రమం చేయాలని కోరుకుంటూ వారిని వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని షమీవుల్లా అల్లాహ్ అని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి మాట్లాడుతూ అనాథలను అభాగ్యులను మంచి మనసుతో గుర్తించి వారి ఆకలి తీర్చిన కెజిఎన్ హోటల్ యజమాని గౌస్‌భాషాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌస్ బాయ్ రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్, హుస్సేన్ భాయ్, కెజిఎన్ యజమాని గౌస్ భాయ్, వారి మిత్రబృందం పాల్గొన్నారు.

నివేదికలు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అవసరమయ్యే పాఠ్యపుస్తకాల కోసం నివేదికలు సిద్ధం చేయాలి ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక విద్యావనంలో కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు అందవలసిన పాఠ్య పుస్తకాల కోసం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నివేదికలు తయారుచేసి మండల విద్యావనరుల కార్యాలయానికి అందజేయాలని కోరారు. 9వ తరగతి చదివే విద్యార్థులకు విద్యార్థులకు గణితం, సైన్స్ 394 పాఠ్యపుస్తకాలు అందాల్సి ఉండగా 362 వచ్చినట్లు ఆయన తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణం లోని గొల్లపాలెంలో బుధవారం జరుగు వినాయక చవితి వేడుకలో జరిగే ప్రత్యేక పూజలో మన్నేటి తనయుడు సృజన్ పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం ఉత్సవాలకు భోజనం నగదులు అందజేసిన మన్నేటి తనయులకు మట్ల వెంకటేశ్వర్లు, రామయ్య, లక్ష్మయ్య పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు టిడిపి నాయకులు గూడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వామివారి ఆశీర్వాదాలు వారి కుటుంబ సభ్యులకు ఉంటాయని ఆ వినాయకుడు అండగా నిలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలు చేరి ఉదయగిరి మెట్ట ప్రాంత ప్రజలకు అండగా ఆ కుటుంబం నిలవాలని వారు ఆకాంక్షించారు.

10వేల క్యూసెక్కుల నీరు పెంపు

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల జలాశయం నుంచి కండలేరు జలాశయానికి ఆగస్టులో వరద నీరు విడుదలు చేశారు. జలాశయం అధికారులు క్రమేపీ నీటి విడుదల పెంచుతూ బుధవారం 10వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయంలో 47 టిఎంసిలు నీటి నిల్వ ఉన్నది.

డాక్యుమెంట్లు పోయినది

నీలిశెట్టి నరసింహారావు, F/o నీలిశెట్టి శ్రీ రామ్మూర్తి అను మా తండ్రికి చెందిన కావలి మండలం, బుడమగుంట గ్రామ స.నెం. 834,837 లలోని ప్లాట్ నెం.4.కు చెందిన 646/2011, 3279/2008. నెం.లు గల ఒరిజినల్ రిజిస్టర్డ్, లింక్ డాకుమెంట్లు పోయినవి. దొరికినవారు నాకుచేర్చగలరు.

ఇట్లు
నీలిశెట్టి శ్రీరామ్మూర్తి
S/o నీలిశెట్టి నరసింహారావు
కావలి. సెల్ :9866437018